

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 01 ఏప్రిల్, 2025 | పేజీలు : 06

# ఈద్గాలు,దర్గాల అభివృద్ధికి కృషి

నల్లగొండ మతసామరస్యానికి పెట్టింది పేరు

లతీఫ్ షాప్ గుట్ట నుంచి బ్రహ్మంగారి గుట్ట వరకు రోప్ వే

మతం మీద ద్వేషంతో వక్ఫ్ బోర్డ్ చట్టాలను మార్చాలని చూస్తున్న కేంద్రం : మంత్రి వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** నల్లగొండ జిల్లా మతసామరస్యానికి పెట్టింది పేరని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రంజాన్ పండు గ సందర్భంగా ఆయన సోమవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గాలో పవిత్ర రంజాన్ సందర్భంగా ప్రార్థనలు జరిపిన ముస్లింలను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 40 రోజులుగా ముస్లింలంతా పవిత్ర రంజాన్ మాసంలో దీక్షలో ఉన్నారని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి ముస్లింలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. స్వతంత్ర పోరాటంలో ముస్లింల పాత్ర మరువలేనిదని అన్నారు. దేశాభివృద్ధికి ఎంతోమంది ముస్లింలు కృషి చేశారని, అందులో అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా, సైంటిస్ట్ గా చేసిన సేవలు మరువలేనివని అన్నారు. జిల్లాలో శాంతిభద్రతలు బాగుండాలని, హిందూ, ముస్లింలు అందరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు. పట్టణంలోని ఈద్గా తెలంగాణలోనే అతిపెద్ద ఈద్గా అన్నారు. ఈ దర్గాను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ముఖ్యంగా లతీఫ్ సాబ్ దర్గాకు ప్రతి సంవత్సరం నిర్వహించే ఉర్సు ,ఇతర ఉత్సవాల సందర్భంగా లక్షల మంది వస్తారని తెలిపారు. పెద్దవారు, వృద్ధులు గుట్ట ఎక్కలేరని, దీన్ని దృష్టిలో ఉంచుకొని లతీఫ్ సాబ్ దర్గాకు రూ.100 కోట్లతో ఘాట్ రోడ్ నిర్మిస్తున్నామని చెప్పారు. టెండర్లు పూర్తయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. లతీఫ్ షాప్ గుట్ట నుండి బ్రహ్మంగారి గుట్ట వరకు రోప్ వే నిర్మిస్తున్నామని పేర్కొన్నారు.బ్రహ్మంగారి గుట్టకు కూడా వేరే ఘాట్ రోడ్ వేయిస్తున్నామని, రూ.500 కోట్లతో కొత్త బైపాస్ రోడ్ టెండర్లు వేయడం జరిగిందని, వారం రోజుల్లో పనులు మొదలవుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని పేర్కొన్నారు. జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ మాట్లాడు తూ జిల్లాలో హిందూ, ముస్లింలందరూ సోదర భావం తో ఉండాలని కోరుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, ఆర్‌డిఓ అశోక్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఈద్గా కమిటీ చైర్మన్ డాక్టర్ హఫీజ్ ఖాన్,ఈద్గా గ్రేవ్ యార్డ్స్ వక్ఫ్ బోర్డు ల్యాండ్ ప్రొటెక్షన్ కమిటీ ఆఫీస్ బేరర్లు డాక్టర్ ఎఎఎ ఖాన్,షరీఫ్ నేషనల్,ఎంఎజలీల్,బుర్హాన్ షరీఫ్,బాబు ఖాసిం పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## సైబర్ మోసాలపై అవగాహన తప్పనిసరి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలగి ఉండాలని జిల్లా ఎస్‌పి కె నరసింహ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు రావడం, ఉచితంగా బహుమతులు, మన ప్రమేయం లేకుండా ఏదైన వస్తుందంటే దాని వెనుకల సైబర్ మోసగాళ్లు ఉంటారని వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ బ్యాంకు ఉద్యోగి తమకు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడగరని, మెసెజ్‌లు,బ్లూ లింకులను అనుసరించవద్దన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్, ఎటిఎం, ఓటిపి, పాన్ నెంబర్ వంటివి ఇతరులకు చెప్పవద్దన్నారు. తమరు అక్రమ కేసుల్లో ఇరుక్కున్నారు తప్పిస్తామని డబ్బులు అడిగితే నమ్మవద్దని, ఎసిబి, కస్టమ్స్, సిఐడి, సిబిఐ, పోలీసు అధికారులమంటూ తమకు ఎవరైన ఫోన్ చేస్తే భయపడవద్దని, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## రాజీవ్ యువ వికాసాకి 22,356 దరఖాస్తులు

**ప్రజాపక్షం/నల్లగొండ :** జిల్లాలోని నిరుద్యోగ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ ,ఓబిసి, ఇబిసి యువత రాజీవ్ యువ వికాస్ పథకానికి మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా ఏప్రిల్ 14 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారీలు రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,అధికారులతో రాజీవ్ యువ వికాసం పై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం అమలలో భాగంగా నల్లగొండ జిల్లాలో దరఖాస్తుల పరిస్థితిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వివరిస్తూ రాజీవ్ యువ వికాసం కింద ఇప్పటి వరకు 22,356 దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు. నల్గొండ ,మిర్యాలగూడ ల నుండి ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకించి రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ పథకం అమలుకు నల్గొండ జిల్లాలో ఎస్ సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** నెల రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్దలతో ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులు సోమవారం రంజాన్ పండుగ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. ముస్లిం సోదరులు స్నానాలు అచరించి నూతన దుస్తులు ధరించి ఉదయం 9గంటల లోపే తమ సమీపంలోని ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మత గురువు మహమద్ ప్రవక్త ప్రవచనాలను చదివి వినిపించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ సమీపంలోని ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం సోదరులను అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కోదాడ, తుంగతుర్తి, హుజూర్ నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపల్ కేంద్రాలతో పాటు ఆయా మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో ముస్లిం సోదరులు తమ సమీపంలోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ప్రజాప్రతినిధులు, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆలింగనం చేసుకున్నారు.

**మహమ్మద్ ప్రవర్తన ప్రవచనాలను ఆచరించాలి :**
మహమ్మద్ ప్రవర్త ప్రవచనాలను ప్రతి ముస్లిం సోదరులు ఆచరించినప్పుడే జీవితం సుఖసంతోషాలతో ఉంటుందని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. సోమవారం రంజాన్ పండుగను పురస్కరించుకోని పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ కౌన్సిలర్ చిన్న జహీర్, కాంగ్రెస్ నాయకులు తన్వీనర్ హుస్సేన్, కమృద్దీన్, ఇమ్రాన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు జావేద్ బేగ్‌ల నివాసాలకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి సెమియాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చకిలం రాజేశ్వర్ రావు, కక్కిరేణి శ్రీనివాస్, ఎలిమినేటి అభినయ్, ధరావత్ వీరన్న నాయక్, తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, శ్రీను, పందిరి మల్లేష్, సాయి నేత పాల్గొన్నారు.

**వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన**
వక్ఫ్ బోర్డు చట్టాన్ని మార్చాలని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో తీర్మానం పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా వద్దకు ప్రత్యేక ప్రార్ధనలు చేసేందుకు వచ్చిన ముస్లిం సోదరులు ఆల్ ఇండియా ముస్లిం సంఘం పిలుపుతో చేతులకు నల్ల రిబ్బన్‌లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం నాయకులు అంజద్ అలీ, బాషామీయాలు మాట్లాడుతూ అన్ని కులాలు, మతాలకు భిన్నత్వంలో ఏకత్వంలా ఉన్న భారత దేశంలో కేంద్ర ప్రభుత్వం ముస్లింల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదన్నారు.



## ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

**ప్రజాపక్షం/ హాలియా:** తెలుగు సంవత్సరం అంతా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం క్యాంప్ కార్యాలయంలో కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు శాగం పెద్దిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్ ఉన్నారు.

## కరాటే సమ్మర్ క్యాంప్ సద్వినియోగం

**ప్రజాపక్షం /నిడమనూరు:** నిడమనూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించబడుతున్న కరాటే సమ్మర్ క్యాంపులను విద్యార్థులు, విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని సుమన్ షాటో ఖాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఇండియా అసోసియేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోతగంటి శ్రీనివాస్ సూచించారు. సోమవారం కరాటే శిక్షణ తరగతుల ప్రారంబానికి ముందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనుకోని సందర్భాల్లో ఆత్మ రక్షణ కోసం కరాటే ఉపయోగపడుతుందన్నారు. శిక్షణ తరగతులకు హాజరు కావలసిన యువతి యువకులు 9849875 593ని సంప్రదించి అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని పోతుగంటి శ్రీనివాస్ కోరారు.

## ఉచిత బోర్లకు దరఖాస్తు

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** వ్యవసాయ భూములు నుండి సాగు చేసుకుంటున్నా ఎస్సీ రైతులకు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఉచిత బోర్లకు అవకాశం ఉందని అల్లంపూరు మండల అభివృద్ధి అధికారి పద్మావతమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. చిన్న సన్న కారు రైతులు పాస బుక్ ఆధార్ కార్డు బ్యాంకు బుక్కు పాన్ కార్డు దరఖాస్తులతో పాటు దరఖాస్తు నమూనా జిరాక్స్ కాపీలతో మండల అభివృద్ధి కార్యాలయంలో సమర్థించాలని వారు తెలిపారు. ఎస్సీ రైతులకు మాత్ర మే ఈ అవకాశం ఉందని అర్హత ఉన్న రైతులం దరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని వారు కోరారు.

## క్రీడలతోనే ఉత్సాహం

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం బైనపల్లి గ్రామం లో ఉగాది, రంజాన్ పండుగ సందర్భంగా ప్రీమియర్ క్రికెట్ లీగ్ సీజన్9 ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# హామీలు అమలు చేయాలని బిజెపి పోరుబాట



**ప్రజాపక్షం/చండూరు:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి పోరుబాట పట్టింది. మునుగోడు నియోజవర్గంలోని చండూరు మండలంలో అన్ని గ్రామాలలో సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరి నుండి ధరఖాస్తులను స్వీకరిస్తున్నారు. సోమవారం మండలంలోని పుల్లెంల గ్రామంలో ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారుల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళకు 25వందలు ఇవ్వాలని , చేయూత పథకం ద్వార 2వేల పెన్షన్ 4వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బొబ్బల మనోహర్‌రెడ్డి, నకిరెంకటి లింగస్వామి గౌడ్, పిన్నింటి నరేందర్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు , అసెంబ్లీ కో కన్వీనర్ కాసాల జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ వేములపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక పథకం రాజీవ్ యువ వికాస్ పథకానికి గడుగడువు ఈనెల 14 వరకు పొడిగించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు మాలికాంతారెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక పథకం నిరుద్యోగ యువతీ యువకులకు అండగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఏప్రిల్ 14 వరకు ఈ పథకం దరఖాస్తులు కొనసాగుతాయని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**రాజీవ్ యువ వికాసానికి దరకాస్తు చేసుకోండి**

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** నిరుద్యోగ యువతి యువకులు రాజీవ యువ వికాస కోసం 18 సంవత్సరాలు పైబడిన వారందరు దరఖాస్తు చేసుకోవాలని అల్లంపూరు మండల అభివృద్ధి అధికారి పద్మావతమ్మ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కోసం సబ్సిడీ యూనిట్ల ప్రకారం చొప్పున మూడు లక్షల వరకు ప్రభుత్వ సొమ్ముతో కలిపి బ్యాంకు రుణం అందజేయడం జరుగుతుందని మండలంలోని అర్హత ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ దివాంగులకు అయ్యా ధ్రువీకరణ పత్రాలతో అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని వచ్చి ప్రింటు తీసుకుని వచ్చి మండల అభివృద్ధి కార్యాలయంలో సమర్పించాలని వారు తెలిపారు. విద్యార్థతలు ఎటువంటి ఉద్యోగం లేని వారందరికీ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని వారు సూచించారు. నెల 5వ తేదీ లోపల దరకాస్తు అందజేయాలని ఆపైన వచ్చిన వాటిని తిరస్కరించడం జరుగుతుందని తెలిపారు. అన్ని సర్టిఫికెట్లను పొందుపరుస్తూ ప్రభుత్వ నిబంధనలు మేరకు ఎంపిక విధానం కొనసాగుతున్నట్లు వారు తెలిపారు.

# పేద ముస్లింలకు రంజాన్ తోఫా

**ప్రజాపక్షం/నందికొండ:** రంజాన్ పండుగను పురస్కరించుకొని స్థానిక హిల్ కాలనీలో ముస్లిం మైనారిటీ కి చెందిన యూనిటీ ఆఫ్ ఉమ్మహ్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా ను అందించారు, పవిత్ర రంజాన్ మాసాన్ని ముగించుకుని సోమవారం జరుపుకోనున్న రంజాన్ పండుగను అందరూ ఆనందోత్సాహాలతో పేద ము స్లీం మైనారిటీ లకు రంజాన్ తోఫాను అందివ్వ డం జరిగిందని ముస్లిం మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ షబ్బీర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ కమిటీ సభ్యులు ఎస్.కె గౌస్, అస్గర్, రహమత్ అలి, ఎండి ముజ్జు,సుభాని, ఎండి గని, అన్వర్, హమీద్,ఖాసీం,భాష,చంటి, నాగూర్, ఆర్గనైజర్లు నసీర్, షరీఫ్, ముస్లిం మైనారిటీ సభ్యులు పాల్గొన్నారు.





## చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి:** మండలంలోని ఎల్లారెడ్డి గూడెం గ్రామంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు అమరజీవి కామ్రేడ్ కల్లూరి యాదగిరి జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సతీమణి కల్లూరి యాదమ్మ మాట్లాడుతూ చెరువుగట్టు దేవస్థానానికి నిత్యం ప్రజలు తిరుగుతుంటారు. వేసవికాలం ప్రారంభమైనది కాబట్టి ప్రజలకు దాహం తీర్చేందుకు భర్త జ్ఞాపకార్థంగా చలివేంద్రాన్ని ప్రారంభించామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, సిపిఐ(ఏం) పార్టీ మండల కమిటీ సభ్యులు చెరుకు పెద్దులు, దండు రవి, బొల్లెద్దు సైదులు,శాఖ కార్యదర్శిలు దండు నాగరాజు, శ్రీను, దండు శంకర్,శంకరయ్య, బొడ్డుపల్లి హుస్సేన్, భాష,కుమారులు కల్లూరి సుందర్, కల్లూరి కిరణ్, కూతురు అరుణ గ్రామస్తులు పాల్గొన్నారు.



## మెరుగైన వైద్యం అందించాలి

**ప్రజాపక్షం/నందికొండ:** పైలాన్ కాలనీకి చెందిన యువజన కాంగ్రెస్ కార్యకర్త రోషన్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మిర్యాలగూడ అపోలో ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న అతనిని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలసి రోషన్‌ను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు, అక్కడున్న డాక్టర్లతో మాట్లాడి అతనికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని తమ వెంట నడిచిన కార్యకర్తలకి జానారెడ్డి కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు, ఆయన వెంట యూత్ కాంగ్రెస్ నాయకులు పగడాల నాగరాజు, ఉపేందర్ రెడ్డి,అనుముల మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ కాసిం, శివ ఉన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం గ్రామ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని తడకమళ్ల గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీనీ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా గాదె సాయి, ఉపాధ్యక్షులుగా పొట్టెపంగు సైదులు, బొజ్జ వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా నెమ్మది సైదులు, కోశాధికారిగా గోపాలదాస్ ఏడుకొండలు, ప్రచార కార్యదర్శిగా జిల్లా ఉదయ్, గౌరవ సలహాదారులుగా గాదె గురవయ్య, జిల్లా నగేష్, మచ్చ మైసయ్య, బొజ్జ లింగయ్య, పంగ యాదగిరి, జిల్లా శ్రీను, మచ్చ వెంకన్న, సైదులు, నాగయ్య తదితరులు ఉన్నారు.

## వృద్ధులకు పండ్లు పంపిణీ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు నగేష్ కుమార్తె అక్షయ జన్మదినం సందర్భంగా సోమవారం వృద్ధులకు, యాచకులకు పండ్లు, బ్రెడ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అన్నారు. ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవరుచుకోవాలని అన్నారు. సమాజంలోని పేదలకు చేయూతనందించాలన్నారు. తొలుత పట్టణంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఈద్గాలేక ముస్లింల ఇబ్బందులు

**ప్రజాపక్షం/మునగాల:** ముస్లీంలు రంజాన్, బక్రీద్ పండుగల సమయంలో ప్రత్యేక ప్రార్ధనలు ఈద్గాలోనే నిర్వహించాలి కాని, మం డల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో దాదాపు 100 ముస్లీం కుటుంబాలు నివసిస్తున్నాయ గ్రామంలో ఈద్గాకు స్థలం లేక ము స్లీంలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈద్గాకు శాశ్వత స్థలం లేక ముస్లీంలు ప్రతి సంవత్సరం పండుగకు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు, రాజకీయ నాయకులు స్పందించి ముస్లీంలకు ఈద్గాకు స్థలం కేటాయించి,నిర్మాణానికి సహకరించాలని ముస్లీం పెద్దలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం పెద్దలు ఎస్‌కె రఫీ, దస్తగిరి, యూసఫ్, లాల్‌మహ్మద్, రంజాన్, షేక్ జానీ, బాల సైదా ఉన్నారు.

## కొబ్బరి చెట్లు దగ్ధం

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి :** గద్వాల మండలంలోని సంగాల స్టేజ్ వద్ద ఉన్న వ్యవసాయ పొలంలో గల కొబ్బరి చెట్లకు ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి దగ్ధమైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాలోకి వెళ్లితే గద్వాల పట్టణానికి మాజీ కౌన్సిలర్ టి.దౌలు సంగాల స్టేజ్ వద్ద ప్రధాన రహదారి పక్కన గల వ్యవసాయ క్షేత్రంలో కొబ్బరి చెట్లతో పాటు ఇతర పంటలకు సాగు చేస్తున్నాడు సమీపంలో పొలంలో ముండ్ల పొదలకు నిప్పుపెట్టి రైతులు వెళ్లిపోవడంతో మంటలు మడికట్ల వెంబడి వేగంగా వ్యాపించి పక్కనే ఉన్న కొబ్బరి చెట్లకు వ్యాప్తించి, మండల చెలరేగి కాలిబూడదయ్యాయి. రహదారి వెంటా వెళ్లుతున్న వాహనదారులు గమనించి మాజీ కౌన్సిలర్ దౌలుకు సమాచారం అందించారు. అక్కడికి వెళ్లిన అయన స్థానికులతో కలిసి నీటితో మండలు ఆర్పేందుకు ప్రయత్నం చేస్తూ ఫైర్ ఇంజన్‌కు సమాచారం అందించారు. ఫైర్ ఇంజన్ మండలను ఆర్పేయడంతో ఎలాంటి ఆస్థినష్టం వాటిలలేదని పేర్కొన్నారు.



# ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ముస్లీం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లు అన్నారు. సోమవారం పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని బంగారుగడ్డ, అవంతీపురం ఈద్గాల వద్ద ముస్లీం సోదరులను కలిసి వారు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ముస్లీంలతో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మైనార్టీల సమగ్ర అభివృద్ధికి బీఆర్ఎస్ పెద్దపీట వేస్తుందని బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నేత నల్లమోతు సిద్దార్థ అన్నారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని బంగారుగడ్డ, అవంతీపురం ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో హమీద్‌షేక్, మగ్దుం పాషా, షోయబ్, ఇలియాజ్, మాజీద్, ఇమ్రాన్, నాగుల్, గయాస్, జమీర్, కోల రామస్వామి, వజ్రం, పౌల్ నాగార్జున, ఫణికుమార్, పూనాటీ లక్ష్మీనారాయణ, హబీబ్, వహీద్, అహ్మద్‌చావుష్, ఉమర్, సాబ్, జహీరొద్దిన్, జాని పాషా తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఆయుర్‌ఆరోగ్యాలతో ఉండాలని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ ఆకాంక్షించారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మునుగోడు రోడ్డు లొ గల ఈద్గాను సందర్శించి ప్రార్థన లో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/కోదాడ :** అల్లా అశీస్సులతో సమాజంలో శాంతి సామరస్యాలు ఐక్యత సోదరభావాలు పెంపోందించాలని కోదాడ ముస్లీం పెద్ద మసీదు ఇమామ్ మౌలాన అబ్దుల్ ఖధీర్ రషాధి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఈద్గాలో రంజాన్ పర్వదినం సందర్భంగా సామూహిక ప్రార్ధనలు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలకు మతాలకు కులాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.
కోదాడ పట్టణంలోని రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద సామూహిక ప్రార్ధనలో ఉన్న ముస్లీం సోదరులకు కాంగ్రెస్ నాయకులు,బిఆర్ఎస్, బిజేపి,సిపిఎం నాయకులు తదితర రాజకీయ పక్షాల నాయకులు ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, మహబూబ్‌జానీ, ఎర్నేనిబాబు, ఎస్‌కె నయీం, బొలిశెట్టి కృష్ణయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రంజన్ పర్వదినం సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన ముస్లిం సోదరులకు స్థానిక ఎస్ఐ ముత్తయ్య రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రమేష్, ముస్లిం సోదరులు, సిబ్బంది ఉన్నారు.



**ప్రజాపక్షం/చండూరుః** పవిత్ర రంజాన్ పండుగను సోమవారం ముస్లింమ్‌లు చండూరులో సంతోషంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం , గండూరి జనార్ధన్ , ముస్లీం మత పెద్దలు మొలి సాబ్ ముజహిద్ ,ఖమ్రూ ,ఖలీల్ , సాధక్, హైమద్ ,జావీద్ ,నిరంజన్ ఆలీ, ఎజాస్ , వహీద్ ,ముజ్జు, జమీల్ ,లతీఫ్ ,రాజీద్దీన గౌస్, బాబా, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హాలియా:** మండల వ్యాప్తంగా పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు.ప్రత్యేక ప్రార్ధనలో ముస్లింలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజాహర్ మొహినిద్దీన్,మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ అన్వర్రుద్దీన్,ఈద్గా అధ్యక్షుడు మహమ్మద్ బాబుద్దీన్, మహమ్మద్ ఫక్రుద్దీన్,నసీరుద్దీన్, మహమ్మద్ అజీమ్,షేక్ మహమూద్,మహమ్మద్ హమీద్,రషీద్,ఖలీల్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి మండల కేంద్రంతో పాటు గుమ్మడవల్లి పరిసర ప్రాంత గ్రామాలలోని ముస్లీం సోదరులు సోమవారం రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈద్గాలలో ముస్లీం సోదరులు ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈకార్యక్రమంలో మండల ముస్లీం సోదరులతో పాటు, ఇతర గ్రామాల ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ వేములపల్లి:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎస్ఐ డి వెంకటేశ్వర్లు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రేమ్ సింగ్, సామెల్, ప్రకాష్ జాఫర్ తదితరులు ఉన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు మాలికాంతరెడ్డి పవిత్ర రంజాన్ మాసాన్ని జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రెగట్టి రవీందర్ రెడ్డి నాగవెల్లి మదు మాజీ వైస్ ఎంపీపీ రావు ఎల్లారెడ్డి మాజీ ఎంపీటీసీ పళ్ళ వీరయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య గ్రామశాఖ అధ్యక్షుడు పుట్టల పెద్ద వెంకన్న ఎస్‌పి సెల్ మండల అధ్యక్షుడు పుట్టల కొమ్ము వెంకన్న తదితరులు పాల్గొన్నారు.







**ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్ :** మత సామ్రస్యానికి ప్రతిక రంజాన్ పండుగని నల్లగొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఆయ న పట్టణంలోని పలువురు ముస్లిం సోదరుల నివాసాలకు,ముస్లిం మత పెద్దల వద్దకు వెళ్లివారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిరంజన్ వలి,మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, అభిమన్యు శ్రీనివాస్,జమాల్ ఖాద్రి,మాజీ కౌన్సిలర్, మారగోని గణేష్, రావుల శ్రీనివాస రెడ్డి, మెరుగు గోపి, రెగట్టే మహేందర్ రెడ్డి,సురేష్ రెడ్డి,సయ్యద్ జాఫర్,మౌలానా బషీర్,అబ్రార్, మైనారిటీ విభాగం అధ్యక్షులు, అన్వర్ పాషా,ఖోమేజ్, సోహెల్, శంషోద్దిన్, ఓవైస్ డాక్టర్, అన్సారీ ఉన్నారు.

**ప్రజాపక్షం /నిడమనూరు:** రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా సేమ్యాలను హిందూ సోదరులకు సైతం పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సదర్ షాప్ బిల్లాల్, ఎస్ కే జాంగిర్, రహీం అబ్బాస్ మౌలానా ఉస్మాన్, సలీం, భాష, రూమా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం /నార్కట్‌పల్లి :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ముస్లింలు పండుగను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయాన్నే ముస్లిం సోదరులకు ఈద్గా వద్ద రంజాన్ శుభాకాంక్షలు పలువురు నేతలు తెలిపారు. అదేవిధంగా పట్టణ 7వ మాజీ వార్డ్ సభ్యులు చంద్ పాషా, బిఆర్ఎస్ మైనార్టీ సెల్ నాయకుడు ఎండి జానీ నివాసంలో నిర్వహించిన రంజాన్ వేడుకలకు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దుబ్బాక శ్రీధర్, బొబ్బలి దేవేందర్, నడింపల్లి నరేష్ మొదలగు వారు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వీరేశం ను కలిసిన మైనార్టీ సెల్ నాయకుడు ఎస్‌కె సమద్ పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంని వారి స్వగృహంలో నందు మర్యాదపూర్వకంగా కలిసి రంజాన్ శుభాకాంక్షలు నార్కట్పల్లి మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్‌కె సమద్ భాయ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎండి రహీం అలీ, ఎంఏ కరీం ఖాన్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** హిందూ ముస్లింలంతా అన్నదమ్ముల వలే కలిసి ఉగాది, రంజాన్ రెండు పండుగలు ఒకరోజు తర్వాత ఒకరోజు జరుపుకోవడం సంతోషకరం అని మేవా నేషనల్ కౌన్సిల్ సభ్యులు చాంద్ పషా అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మునుగోడు రోడ్ లో ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం పలువురు అధికారులు ప్రజా ప్రతినిధిలో రాజకీయ పార్టీల నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎండి గపూర్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/డిండి:** డిండి మండలంలోని దాసరి నెమిలిపూర్ గ్రామంలో సోమవారం రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ ప్రార్ధనల్లో మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ జహంగీర్, ఈద్గా కమిటి అధ్యక్షులు చాంద్ పాషా, ఉపాధ్యక్షులు లాల్ మహ్మద్, ప్రధాన కార్యదర్శి ఖాసీం, కోశాధికారి చిన్న బషీర్, కమిటి సభ్యులు సయ్యద్ పాషా, పెద్ద బషీర్, అక్బర్, నిరంజన్, ఏయాజ్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని డిండి, కందుకూరు, చెరుకుపల్లి, ఎర్రారం తదితర గ్రామాలలో ముస్లీంలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.











# సిసిరోడ్ల నిర్మాణాల్లో నాణ్యతకు తిలోదకాలు

### నాసిరకంగా నిర్మాణాలు
### కాంక్రీటు పనుల్లో ఇష్టారాజ్యం
### క్యూరింగ్ లోనూ నిర్లక్ష్యమే
### డ్రేన్స్ కట్టకుండా నేరుగా సిమెంటు రోడ్ల నిర్మాణం




**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి :** పిల్లి గుడ్డిదైతే ఎలుక వెక్కిరించిందట అలా ఉంది జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం అంటూ విమర్శలు వస్తున్నాయి. ఏదైనా నిర్మాణం చేపడితే పది కాలాల పాటు ఉండేలా నాణ్యతగా చేస్తారు. మరి నిత్యం వందలాది వాహనాలు తిరిగే రహదారి నిర్మాణం అయితే మరింత నాణ్యతగా చేపట్టాలి. ఇలా జరగాలంటే అధికార పార్టీ వత్తిళ్లు, కాంట్రాక్టర్ ప్రలోభాలకు లోంగకుండా అధికారులు విధులు నిక్కచ్చిగా నిర్వహించాల్సి ఉంది. అలా కాదంటే నాణ్యత లోపిస్తుంది. ఇప్పుడు జిల్లాలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత నవ్వుతోందంటూ ఆరోపణలు అన్నాయి. మహాత్మీ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గద్వాల జిల్లాలో ఇటీవల మంజూరైన అంతర్గత రహదారుల నిర్మాణాల్లో నాణ్యతకు తిలోదకాలిస్తూ ఇష్టారాజ్యంగా నిర్మాణ పనులు చేపడుతున్నట్లు జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. మార్చి 31 లోగా పనులు పూర్తి చేసి రికార్డు పొందుపరిచి, ఆన్లైన్ లో నిక్షిప్తం చేస్తే బిల్లులు త్వరగా వచ్చే అవకాశముండటంలో కాంట్రాక్టులు ఇష్టానుసారంగా సిసి రోడ్లు నిర్మించారంటూవే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిల్లులు త్వరగా పొందేందుకు గాను నాణ్యతను గాలికొదిలి ఆఘమేఘాల పై పనులు చేస్తున్నారు. సాధారణంగా అంతర్గత రహదారులు నిర్మాణం ప్రాధాన్యతానుసారం నిర్మించాలి. అంటే నివాస గృహాలు మధ్యలో, జనసంచారం అధికంగా తిరిగే మట్టి రోడ్ల తొలి ప్రాధాన్యత ఇవ్వాలి. ఆ తర్వాతనే ఇతర రహదారుల పై దృష్టి సారించాల్సిన ఉంటుంది. ప్రస్తుతం కొందరు అధికార పార్టీ నాయకులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం కాంట్రాక్టు పొందిన కొందరు నాయకులు వారి ఇష్టానుసారంగా స్మశానవాటిక, డంపింగ్ యార్డుల పేరేతో తమ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే మార్గాల్లో సీసీ రోడ్లను నిర్మిస్తున్నాట్లు ప్రజలు నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరి కోందరు గుత్తేదారులు నిబంధనలను ఉల్లంఘిస్తూ పంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ లను వారి కాంట్రాక్టు పనులకు ఉపయోగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పనులను పర్యవేక్షించాల్సిన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు గుత్తేదారులకు సహాకరిస్తుండడంతోనే నాసిరకంగా జరుగుతున్న పనులకు సహాకరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ‘‘నాణ్యతతో తమకు పనిలేదు. రోడ్డు వేశామా. కమిషన్ ఇచ్చామా. బిల్లు పోందామా. ‘‘ అన్నట్టు కొందరు గుత్తేదారుల వ్యవహార శైలివుంది. నిర్మాణంలో నాసిరకమైన ఇసుక వాడటంతో పాలు. ఇసుక శాతం కంటే కంకర పోడి (డస్ట్) ఎక్కువగా వాడటం, తక్కువ గ్రేడ్ సిమెంట్ వినియోగిస్తూ నాన్యత విస్మరిస్తూ నిబంధనలకు విరుద్దంగా కొందరు గుత్తేదారులు నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రజలు విమర్శిస్తున్నారు. పది రోజేల పాటు వాటర్ క్యూరింగ్ చేయాల్సి వుండగా ఎక్కడా ఇటువంటి జరగడం లేదు. నాసిరకం పనులు చేయడం వల్ల మున్నాళ్లకే పగుళ్లు ఏర్పడటం, డస్ట్ వినియోగం మూలంగా రోడ్డు నాణ్యత దెబ్బతిని కోంతకాలానికే కంకర తేలిపోవడం జరుగుతుంది.

**పర్సంటేజ్ లెక్కట్లో అధికారులు..!?**

రోడ్డు నిర్మాణం చేపట్టాలి అంటే ముందుగా సంబంధించిన గ్రామ పంచాయతీ తీర్మానం, పంచాయతీ రాజ్ శాఖ ఏఈఆ ప్రదేశాన్ని పరిశీలించి జియో కాప్చర్ చేయడం, పనులకు సంబంధించి ఎస్టిమేట్ వేయడం, ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి కూలీలు ముగ్గురితో వర్కు చేయించి మాస్టర్ వేయడం ఇవన్నీ చేసిన అనంతరం ఏఈ అనమతితో పనులు ప్రారంభమవుతాయి. పనులు జరిపే ప్రదేశంలో ఏఈ స్థాయి అధికారి లేదా వర్క్ ఇన్ స్పెక్టర్ తప్పకుండా వుండాలి. ప్రస్తుతం ఇటువంటి పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు. కేవలం పర్సంటేజీల పైన దృష్టి సారించి నాణ్యతన పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారికి పర్సంటేజీలు ఇస్తే ఉన్నతాధికారులు సంతకాల పెట్టించడం, తమ బిల్లులను త్వరగా చేయడం అన్నీ వారే చూసుకుంటారని కొందరు కాంట్రాక్టర్లే బాహాటంగా చెబుతున్నారు. గుత్తేదారులు వేసిన రోడ్లను క్వాలిటీ చెకింగ్ చేయకముందే బిల్లులు మంజూరు చేస్తున్నారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయిస్తున్నాంః దామోదర్ రావు, డిపీఆర్ఇ ప్రభుత్వ ఆదేశాల మేరకు నెలాఖరు లోగా పనులు పూర్తి చేయించేలా చర్యలు చేపట్టాం. నాణ్యత ప్రమాణాలు పాటించని గుత్తేదారుల పనులను నిలుపుదల చేస్తున్నాం. రోడ్డు నిర్మాణాల పై నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. నిబంధనల మేరకు బిల్లుల చేస్తున్నాం. క్యూసీ (క్వాలిటీ చెకింగ్) రిపోర్ట్ వచ్చేంత వరకు 10 శాతం బిల్లులను పెండింగ్ లో పెడుతున్నాం.

# ఎంపి వద్దిరాజుకు టియుడబ్ల్యూజె (ఐజెయు) సన్మానం

**-రైల్వేపాసులపై రాజ్యసభలో గళం విప్పినందుకు కృతజ్ఞతలు**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌ల పునరుద్ధరణపై ఇటీవల రాజ్యసభలో గళం విప్పడమే కాకుండా కేంద్ర రైల్వే శాఖ మంత్రితో చర్చలు జరిపి 50 శాతం రాయితీని తిరిగి కొనసాగించేందుకు కృషి చేస్తున్న ఎంపి వద్దిరాజు రవిచంద్రను టియుడబ్ల్యూజె (ఐజెయు) నాయకులు సన్మానించారు. సోమవారం ఖమ్మంనగరంలోని ఎంపి వద్దిరాజు రవిచంద్ర స్వగృహంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) ముఖ్య నేతలు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి శాలువ కప్పి మెమోంటోతో సత్కరించారు. కరోనాకు ముందు దేశ వ్యాప్తంగా అక్రిడేషన్ కార్డు కలిగిన ప్రతి జర్నలిస్టుకు రైల్వే ఛార్జీలో 50 శాతం రాయితీ సౌకర్యం ఉండేది. కరోనా అనంతరం ఈ రాయితీని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి రైల్వేపాస్‌లు జారీ చేయడాన్ని కూడా నిలిపివేశారు. ఈ విషయంపై టియుడబ్ల్యూజె (ఐజెయు) పలుమార్లు ఎంపి వద్దిరాజు రవిచంద్రను కలిసి విన్నవించడం జరిగింది. దీనికి స్పందించి ఎంపి వద్దిరాజు రవిచంద్ర ఇటీవల రాజ్యసభలో ఈ అంశాన్ని లేవనెత్తి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చారు. రాజ్యసభలో ప్రస్తావించడమే కాకుండా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనికుమార్‌తో ప్రత్యేకంగా భేటీ అయి జర్నలిస్టుల రైల్వే పాసుల గురించి వివరించారు. రైల్వేలో ప్రయాణించే వారందరికీ టికెట్ ధరలో 50 శాతం తగ్గించి అందిస్తున్నామని మంత్రి వివరించగా జర్నలిస్టులకు ఆ 50 శాతంలో మరో 50 శాతం రాయితీ కల్పించాలని ఎంపి వివరించారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి సుముఖత వ్యక్తం చేశారు. రాయితీ సౌకర్యాన్ని కల్పించేంత వరకు కేంద్రపై ఒత్తిడి తీసుకు వస్తానని ఎంపి వద్దిరాజు రవిచంద్ర జర్నలిస్టులకు వివరించారు. రైల్వే సౌకర్యంతో పాటు జర్నలిస్టులకు ఏ అవసరం వచ్చినా తాను ముందుంటానని ఇండ్ల స్థలాల కోసం కూడా కృషి చేస్తానని ఈ సందర్భంగా వద్దిరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాలరావు, ఆంధ్రజ్యోతి బ్యూరో ఇంచార్జి, జిల్లా నాయకులు నల్లజాల వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షులు మోహినుద్దీన్, నగర కమిటీ అధ్యక్షులు మైసా పాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా టియుడబ్ల్యూజె(టిజెఎఫ్), టిడబ్ల్యూజెఎఫ్ నాయకులు ఎంపి వద్దిరాజు రవిచంద్రను కలిసి రాజ్యసభలో జర్నలిస్టుల రైల్వే పాస్‌లపై గళం విప్పినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



# సన్న బియ్యం పంపిణీకి సిద్ధం

**ప్రజాపక్షం/పెనుబల్లి:** అదిగో సన్న బియ్యం.. ఇదిగో సన్న బియ్యం.. అని నెలపాటు ఊరించిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుని చెప్పాలని ప్రజలు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి 15 నెలలు గెలుస్తున్నా సన్న బియ్యం కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటుందా లేదా అనే సందేహాలతో ఎదురు చూశారు కానీ ఆ సమయం రానే వచ్చింది. అధికారికంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉగాదినాడు నల్గొండ జిల్లాలో ప్రారంభించారు. ఈ సమాచారం ప్రచారమాధ్యామాలలో తీవ్రంగా ప్రచారం కావడంతో ప్రజల సైతం నేటి నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తారా లేదా అని వాళ్లే రేషన్ షాపులలోకి సన్న బియ్యం వచ్చాయా లేదా అని వచ్చాయని నిర్ధారించుకుని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలం వ్యాప్తంగా 17,132 రేషన్ కార్డులు ఉన్నాయి. మొత్తం లబ్ధి పొందే లబ్ధిదారులు 46 వేల 636 మంది ఉన్నారు. మండలం మొత్తం ఉన్న లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున పంపిణీ చేసేందుకు పౌర సరఫరాల శాఖ సర్వం సిద్ధం చేసింది. అందులో భాగంగా పెనుబల్లి మండలానికి రెండు లక్షల 98,301 కేజీల బియ్యాన్ని మండలానికి సరఫరా చేయాల్సి ఉంది. అయితే ప్రస్తుతానికి 60 నుంచి 70 శాతం వరకే సన్న బియ్యం సరఫరా చేసినట్టు సమాచారం. అవి పంపిణీ చేసే లోపు మిగిలిన 30 శాతం సరఫరా చేసే అవకాశం ఉంది. మొత్తం మీద మండలంలోని లబ్ధిదారులందరికి సన్నబియ్యం సరఫరా అవుతుంది. మండలం మొత్తం రేషన్ షాపులు 28 ఉన్నట్టు అధికారులు తెలిపారు. మండలంలో మొత్తం 33 పంచాయతీలు ఉన్నాయి. అదే విధంగా మండలంలోని 28 షాపుల్లో నిన్నటి వరకు పంపిణీ చేసిన దొడ్డు బియ్యం సుమారు 56 టన్నుల బియ్యం నిల్వ ఉన్నట్టు తెలిసింది. వాటిని ఎక్కడికి తరలించాలి, ఎక్కడ ఉంచాలనేది తగిన సమాచారం. రేషన్ షాపు డీలర్లకు ప్రభుత్వం నుండి ఆదేశాలు రాలేదని తెలిసింది.



# మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ

**ప్రజాపక్షం/ తల్లాడ :** హిందూ ముస్లింల ఐక్యత విలసిల్లే విధంగా మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పర్వదినం ఉంటుందని బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు సంగీతం సాయిచంద్ అన్నారు. సోమవారం ఆయన తల్లాడ మండలంలోని కలకొడిమ గ్రామంలో ముస్లిం సోదరులతో కలిసి మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆట్లాడుతూ ముస్లిం సోదరులు ప్రతిరోజు ఉపవాస దీక్షలు చేస్తూ సాయంత్రం దీక్ష విరమణ చేసే ఈ పవిత్ర రంజాన్‌మాసం ఎంతో గొప్పదని అన్నారు. హిందూ ముస్లింలు ఐక్యతతో కలిసిమెలిసి ముందుకు సాగితేనే సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ముస్లిం సోదరులకు ప్రత్యేకంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్.సైదులు, షేక్.సాదిక్, నాగుల్‌మీరా, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో అన్ని రేషన్‌షాపులకు చేరిక సన్న బియ్యం

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ నెల నుండి రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు అందించనున్న సన్న బియ్యం మండల పరిధిలోని అన్ని రేషన్‌షాపులకు ఇప్పటికే చేరాయని తహశీల్దార్ మన్నె ఉషాశారద తెలిపారు. మండలంలో మొత్తం 28 రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యం లబ్ధిదారులకు అందించనున్నట్లు ఆమె తెలిపారు. రేషన్‌కార్డులు ఉన్న లబ్ధిదారులందరికీ సన్నబియ్యాన్ని ప్రభుత్వం అందించనున్నదని తెలిపారు.

# ఘనంగా ధ్వజారోహణ రుద్ర హోమం

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర వసంత నవరాత్రి బ్రహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభంగా ప్రారంభమయ్యాయి. ముందుగా అర్చకులు వేదపండితులు సిబ్బంది స్వామి వారి కోనేటి నుంఇ తీర్థపు బిందె తీసుకుని వచ్చి జ్యోతిప్రజ్వలన చేసి బ్రహోత్సవాలకు అంకురార్పణ చేశారు. సోమవారం సకల దేవలను, ముక్కోటి దేవతలను బ్రహోత్సవాలను తిలకించేందుకు ఆహ్వానిస్తూ స్వామి వారి వాహన రూపుడైన గరుఢ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు రుద్రంహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామ చంద్రమూర్తి, ఆలయ సిబ్బంది, అర్చకులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# దోర్నాల కృష్ణకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/ మధిర :** గత 35 సంవత్సరాలుగా పోలీస్‌శాఖలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసి పదవి విరమణ పొందిన దోర్నాల కృష్ణను జిజెసి వాకర్స్ అండ్ రన్నర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జరిగిన కార్యక్రమంలో ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ హెడ్‌కానిస్టేబుల్‌గా పోలీస్‌శాఖకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. పదవివిరమణ పొందిన దోర్నాల కృష్ణ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కోట జయరాజ్, రమేష్, రవి, పోలే సుధాకర్, చిలుకూరు సుధాకర్, సుగణరావు, కేశవులు, మధు, ప్రశాంత్, ఆనంద్‌బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ వేడుకలు

**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణం, మండలంలో రంజాన్ వేడకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజా న్ సందర్భంగా బంధువులకు, స్నేహితులకు సేమియాను పంచి పెట్టారు. ముస్లిం సోదర, సోదరీమణులు నూతన వస్త్రాలను ధరించి భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం ఐక్య సంఘం కమిటీ సభ్యులు, ముస్లింలు పాల్గొన్నారు.



# గ్రూప్ 1లో ఉద్యోగం సాధించిన రాహుల్‌కు సన్మానం

**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడకు చెందిన చింతా రాహుల్ చిన్ననాటి నుండి కష్టపడి చదివి గ్రూప్ 1 ఉద్యోగం సాధించాడు., సోమవారం ఆ కొలువు సాధించిన యువకుడు రాహుల్‌ను తల్లాడ మండల నాయకులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మల్టీజోన్‌లో 115వ ర్యాంక్, రాష్ట్ర వ్యాప్తంగా 232వ ర్యాంకు రావడంతో ఆయనకు ఆర్డిఓ, డిఎస్పీ ఉద్యోగం వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, నర్సింహారావు, నున్నా శ్రీనివాసరావు, తవిడిశెట్టి యుగంధర్‌రెడ్డి, జర్నలిస్టు ఎండి బహదూర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకర్‌రెడ్డిని ఆశీర్వదించిన సండ్ర

**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దగ్గుల శ్రీనివాస్‌రెడ్డి తనయుడు పుల్లారెడ్డి, సౌమ్య దంపతుల కుమారుడు శ్రీకర్‌రెడ్డి అన్నప్రాసన వేడుక సోమవారం వారి సృగృహంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై చిన్నారి దగ్గుల శ్రీకర్‌రెడ్డిని ఆశీర్వదించారు. నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, ఉన్నతమైన స్థితిలోఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడెం వీరమోహన్‌రెడ్డి, పెనుబల్లి మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, దుగిదేవర యుధిష్టర్, పట్టణ అధ్యక్షులు జివిఆర్, మారెళ్ళ దేవేందర్, సంగసాని శ్రీను, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పేరసాని నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



# గోపిశెట్టి సుస్మితాకు సన్మానం

**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె సుస్మిత ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాల్లో ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా సుస్మితాను నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి శాలువాలతో సన్మానించి సత్కరించారు. సుస్మిత చిన్ననాటి నుండి మంచిగా కష్టపడి చదివి అనేక ఉద్యోగాలు సాధించిందని, ఉద్యోగం చేసుకుంటూనే గ్రూప్ 1 పరీక్ష రాసి మరో విజయం సాధించిందని కుటుంబసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సరికొండ కస్తూరిరాజ్ ఉన్నారు.



# ఘనంగా రంజాన్ వేడుకలు

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ముస్లిం సోదరులకు అతి పవిత్రమైన రంజాన్ పండుగ వేడుకలను మండలంలోని ముస్లిలందరూ సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ముస్లిం సోదరులు ఆదివారం రాత్రి జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. రంజాన్ సందర్భంగా సోమవారం ఉదయాన్నే కొత్త బట్టలు ధరించి మసీదులకు వెళ్లి ఒకరినొకరు అలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని 12మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం కమిటీ అధ్యక్షులు షేక్‌బాసిత్‌అలీ, కార్యదర్శి మహమ్మద్‌రఫీ, ట్రెజరరీ షేక్.నాగుర్‌మీరా, జిలాని, మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు పాల్గొన్నారు.



# కూరాకులను పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణంను మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం పరామర్శించారు. కూరాకుల నాగభూషణం సత్తుపల్లి వెళ్తుండగా నూతన కలెక్టరేట్ వద్ద గేదె రోడ్డుకు అడ్డంగా రావడంతో కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న కూరాకుల నాగభూషణంతో పాటు భార్య యాదమ్మకు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**ఎంపి వద్దిరాజు పరామర్శ...**

డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం దంపతులను ఎంపి వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చేరిన కూరాకుల నాగభూషణంతో పాటు భార్య యాదమ్మ దంపతులను ఎంపి వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట రామారావు, శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రం పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ రంజాన్ పండుగ సందర్భంగా ఖమ్మం నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆదివారం గాంధీచౌక్‌లోని ఈద్గా నందు రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నమాజ్ చేశారు. అనంతరం కార్పొరేటర్ మగ్బూల్, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ ఖమర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు తాజుద్దీన్, మాజీ కౌన్సిలర్ నజీముద్దీన్, టౌన్ మైనార్టీ అధ్యక్షులు షంషుద్దీన్, ప్రచార కార్యదర్శి షకీనా, నాయకులు తౌసిఫ్, ఖయ్యూం, మస్తాన్, మున్నా, అహ్మద్, ఆసీఫ్, షౌకత్, హకీం, ముజాహిద్, అబ్బాస్, అసద్, అఫ్జల్ తదితరుల ఇండ్లకు వెళ్లి రంజాన్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, కూరాకుల వలరాజు, నాగండ్ల కోటేశ్వరరావు, పసుమర్తి రాంమోహన్‌రావు, పల్లా రోజ్‌లీనా, సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, పాలడుగు పాపారావు, ధనాల కొండయ్య, మాటేటి కిరణ్, దయాకర్, అశోక్, వీరేందర్, ఫిరోజ్, చోటు, సోహెల్, చంటి, ఇజారుద్దీన్, షారూఖ్, వహిద్ ఉన్నారు.

# మామిడి పండ్ల మేళాను ప్రారంభించిన మేయర్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని పెవిలియన్ మైదానంలో ఏర్పాటు చేసిన కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళాను మేయర్ పునుకొల్లు నీరజ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆదర్శ రైతు బానోత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా ఖమ్మం నగర ప్రజలకు ఎటువంటి రసాయనాలు వాడకుండా సహజ సిద్ధంగా పండించిన మామిడి పండ్లను విక్రయిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ రకాల జాతులకు సంబంధించి మామిడి పండ్లతో పాటు పచ్చడి మామిడికాయలను కూడా ఈ మేళాలో విక్రయించనున్నట్లు ఆయన తెలిపారు. తక్కువ ధరకు నాణ్యమైన మామిడి పండ్లను నగర ప్రజలకు అందించడం కోసమే మేళాను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖాధికారులు, నాయకులు పాలెపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/కరకగూడెంః** పరస్పర శాంతికి, సహనానికి, సహృద్భావానికి ప్రతీకగా ముస్లిం ప్రజానీకం నిర్వహించుకునే రంజాన్ పండుగను సోమవారం కరకగూడెం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు కొత్త దుస్తులు ధరించి, స్థానిక మసీద్‌లో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు చేసారు. ఈ మేరకు కరకగూడెం జామే మస్జిద్ నందు మౌలానా మొహమ్మద్ ఫిరోజ్ రంజాన్ గొప్పతనాన్ని వివరించి శాంతి సందేశాన్ని ఇచ్చారు. రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం స్నేహితులు, బంధువులను కలుసుకుని ముస్లిం సోదరులు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే కోరం



**ప్రజాపక్షం/ఇల్లందు:** రంజాన్ పర్వదిన వేడుకల్లో భాగంగా పట్టణంలోని పలు ముస్లిం కుటుంబాల నివాసానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆతిద్యాన్ని స్వీకరించి ఎమ్మెల్యే కోరం కనకయ్యను శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్ గౌడ్, ఏఎమ్‌సీ ఛైర్మన్ బాణోత్ రాంబాబు, నియోజకవర్గ నాయకులు మండల రాము, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాసరావు, పూనెం సురేందర్, డి.శివకుమార్, ఉల్లింగ సతీశ్, నవీన్, మాజీ కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షులు డానియేల్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రంజాన్ పండుగ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలువురు ముస్లిం సోదరుల ఇండ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా ముక్తార్ నివాసానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నగర యువజన నాయకులు ఆసీఫ్ నివాసానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెళ్లి రంజాన్ వేడుకల్లో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, సాధు రమేష్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుల్లమ్మకు మంత్రి తుమ్మల నివాళి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ నాయకులు పల్లెబోయిన చంద్రం మాతృమూర్తి పల్లెబోయిన పుల్లమ్మ మృతికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాళులర్పించారు. సోమవారం రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో పుల్లమ్మ దశ దిన కర్మలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని పుల్లమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి, నాయకులు సాధు రమేష్‌రెడ్డి, ఏలూరి శ్రీనివాసరావు, అంజిరెడ్డి తదితరులు పుల్లమ్మకు నివాళులర్పించారు.

# రామాలయంలో బోరు, మోటార్ ఏర్పాటు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని త్రీటౌన్ ప్రాంతం సారధినగర్‌లోని రామాలయంలో భక్తుల సౌకర్యార్థం కాంగ్రెస్ నాయకులు అల్లే సాయికిరణ్ ఆధ్వర్యంలో బోరు, మోటార్ ఏర్పాటు చేశారు. సోమవారం రామాలయంలో ఏర్పాటు చేసిన బోరు, మోటార్‌ను కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తన సొంత నిధులతో బోరు, మోటార్ ఏర్పాటు చేసిన సాయికిరణ్‌ను అభినందించారు. రామాలయంలో బోరు, మోటార్ ఏర్పాటు చేసినందుకు భక్తులతో పాటు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇమామ్‌లకు రంజాన్ తోఫా అందజేత



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు యరమల పూర్ణచంద్రారెడ్డి తన సొంత ఖర్చులతో మండలంలోని ఉన్న 12 మసీదుల ఇమామ్‌లకు రంజాన్ తోఫాను అందించారు. మండల కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్.జానిబాషా ఆధ్వర్యంలో మసీదులకు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇస్మాయిల్, షారుక్, టౌన్ అధ్యక్షులు షేక్.ఇస్మాయిల్, ముస్లిం ఐక్య సంఘం కమిటీ అధ్యక్షులు షేక్. భాషిత్‌అలీ, సెక్రటరీ మహమ్మద్ రఫీ, మసీదు కమిటీ సభ్యులు ముస్లిం సోదరులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న హరిప్రియ



**ప్రజాపక్షం/ఇల్లందు:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ ఈద్గా ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి సేమియాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ పట్టణ శ్రేణులతో కలిసి అబ్దుల్‌నబీ ఆహ్వానం మేరకు వారి స్వగృహానికి మర్యాదపూర్వకంగా కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు మాజీ కౌన్సిలర్ జేకేశ్రీను, తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, పట్టణ కమిటీ నాయకులు గిన్నారపు రాజేశ్, ఎస్.హరికృష్ణ, రాచపల్లి శ్రీను, ఎన్.వసంతరావు, ఎస్.కే.సర్దార్‌పాషా, ఎస్. శ్రీను, ఎస్.రాజేశ్, బజార్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ శుభాకాంక్షలు : ఎస్ఐ



**ప్రజాపక్షం/కారేపల్లి:** అన్ని కులమతాలు కలిసి ఐక్యంగా సెక్యులరిజం రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని హిందూ ముస్లిం క్రైస్తవ అందరం కలిసి జీవించాలని కారేపల్లి ఎస్ఐ ఎన్ రాజారాం అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు, సోదరీమణులకు ఆయన రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరం కలిసి కట్టుగా ఉండాల్సిన అవసరం ఉందని, అందరూ సమిష్టిగానే పండుగను జరుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు.